**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 278 | శనివారం 10-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## ఆ ఇద్దర్నీ అప్పగించండి

### మసూద్ అజర్, హఫీజ్ సయీద్‌ను అప్పగించాల్సిందిగా భారత్ డిమాండ్?

**న్యూఢిల్లీ, మే 9:** ఉద్రిక్తతలను వీలైనంత త్వరగా తగ్గించాల్సిన బాధ్యత పాక్ మీదే ఉందని, లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించక తప్పదనిని కేంద్రంలో అత్యున్నత స్థాయి అధికార వర్గాలు హెచ్చరించాయి. అంతేకాదు.. భారత్‌లో దాడులకు పాల్పడిన ఉగ్రవాద సంస్థలు జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్, లష్కరే తాయిబా వ్యవస్థాపకుడు సయీద్‌ను తమకు అప్పగించాల్సిందిగా కూడా ఇస్లామాబాద్‌ను భారత్ డిమాండ్ చేసినట్టు ఆ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆ వర్గాలను ఉటంకిస్తూ న్యూస్18 వార్తాసంస్థ ఒక కథనాన్ని ప్రచురించింది. "పాకిస్థాన్ ఈ సమస్యకు అసలు కారణంపై దృష్టి సారించాలి. వారి గడ్డపై ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి" అని అధికార వర్గాలు పేర్కొన్నట్టు అందులో వెల్లడించింది. మసూద్ అజర్, హఫీజ్ సయీద్‌ను అప్పగిస్తే పాక్‌కు ఈ యుద్ధాన్ని తప్పించుకోవడానికి ఒక దారి దొరికినట్టవుతుందని.. అదే సమయంలో, పాకిస్థాన్ ఉగ్రవాదుల స్వర్గధామమన్న అపప్రధను తొలగించుకునే అవకాశం కూడా కలుగుతుందని ఆ వర్గాలు అభిప్రాయపడ్డాయి.



- వరుసగా రెండో రోజూ పాక్ డ్రోన్ దాడులు
- కశ్మీరు నుంచి కచ్ వరకూ 20 నగరాలు లక్ష్యంగా..
- నాలుగు రాష్ట్రాల్లో 26 డ్రోన్లు.. కూల్చివేసిన భారత సైన్యం
- డ్రోన్ దాడికి ఫిరోజ్‌పూర్‌లో ముగ్గురికి గాయాలు.. ఒకరు విషమం
- సరిహద్దు ప్రాంతాల్లో రెండో రోజూ సైరన్ మోతలు, చిమ్మ చీకట్లు



# ఉద్రిక్తంగానే..

**జమ్మూ, శ్రీనగర్, అమృత్‌సర్, మే 9:** భారత్, పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా రెండో రోజు కూడా ఉద్రిక్త పరిస్థితులే కొనసాగుతున్నాయి. జమ్మూ కశ్మీరు నుంచి గుజరాత్ వరకూ సైరన్ మోతలు వినిపిస్తున్నాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్, జోధ్‌పూర్ సహా జమ్ము నుంచి పంజాబ్ వరకూ చాలా ప్రాంతాల్లో బ్లాకవుట్ కొనసాగుతోంది. ఇళ్లల్లోనూ బయటా లైట్లు ఆర్పేయడంతో చిమ్మ చీకట్లు నెలకొన్నాయి. అదే సమయంలో, పాకిస్థాన్ తన దుర్బుద్ధిని పోనిచ్చుకోలేదు. జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌ల్లోని 20 నగరాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని శుక్రవారం రాత్రి కూడా పాకిస్థాన్ డ్రోన్ దాడులు చేసింది. మరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. బారాముల్లా నుంచి భుజ్ వరకూ నాలుగు రాష్ట్రాల్లో 26 డ్రోన్ దాడులు చేసింది. వాటన్నిటినీ భారత్ అడ్డుకుని కూల్చేసింది. వీటిలో శ్రీనగర్ విమానాశ్రయం, దక్షిణ కశ్మీరులోని అవంతిపుర స్థావరమే లక్ష్యంగా చేసిన దాడిని భారత్ సమర్థంగా అడ్డుకుంది. అయితే, అవంతిపుర వైమానిక స్థావరం చుట్టుపక్కల పేలుళ్లు వినిపించాయి. పాకిస్థాన్ డ్రోన్లను గగనతలంలోనే పేల్చేయడంతో బారాముల్లాలో ఆకాశం అరుణ వర్ణాన్ని తలపించింది.

జమ్ము కశ్మీరులోని జమ్ము, సాంబ, రాజౌరిబీ పంజాబ్‌లోని పఠాన్‌కోటబీ అమృత్‌సర్, రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌ల్లో డ్రోన్ దాడులు జరిగాయి. కుప్వారా, సాంబ, పూంచ్, యురి, నౌగమ్ హంద్వారాల్లో నియంత్రణ రేఖ వెంట భారీగా శతఘ్ని గుళ్ల వర్షం కురిపించింది. అలాగే, జమ్ము, పఠాన్ కోట్‌ల్లో రెండో రోజూ సైరన్లు వినిపించాయి. చిమ్మ చీకట్లు నెలకొన్నాయి. అమృత్‌సర్‌లో భారీగా కాల్పులు జరిగినట్లు తెలిసింది. డ్రోన్లు తిరగడం కనిపించింది. జమ్ము, కశ్మీర్, పఠాన్‌కోట్, ఫిరోజ్‌పూర్, జైసల్మేర్‌ల్లో పేలుళ్లు వినిపించాయి. పంజాబ్‌లోని గురుదాసపూర్, తరణ్ తరణ్ వాసులు కూడా తమకు పేలుళ్లు వినిపించాయని చెప్పారు. వరుసగా రెండో రోజు కూడా జైసల్మేర్‌లో డ్రోన్ దాడులను మన దళాలు అడ్డుకున్నాయి. ఇక, భారీ పేలుళ్లు తనకూ వినిపించాయని జమ్ము కశ్మీరు సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. "అప్పుడప్పుడు భారీగా పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయి. అవి భారీ శతఘ్నులు కావచ్చు. ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. ఎవరూ వీధుల్లో తిరగొద్దు. మరికొన్ని గంటలపాటు ఇళ్లల్లోనే ఉండండి. వదంతులను నమ్మొద్దు" అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## జమ్మూలో చొరబాటుకు ఉగ్రవాదుల యత్నం

### ఏడుగురిని హతమార్చిన బీఎస్ఎఫ్



**న్యూఢిల్లీ/జమ్మూ, మే 9:** దేశంలోకి ఉగ్రవాదుల చొరబాటు యత్నాలను బీఎస్ఎఫ్ భగ్నంచేసింది. భారత్–పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ముష్కరుల ప్రయత్నాలను అడ్డుకుని ఏడుగురిని హతమార్చడమే కాకుండా ఒక రేంజర్స్ పోస్ట్‌ను ధ్వంసం చేసినట్టు శుక్రవారం బీఎస్ఎఫ్ పేర్కొంది. సాంబ జిల్లాలో గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన పెద్ద గ్రూప్‌ను గుర్తించామని, అనంతరం వారి చొరబాటు చర్యలను అడ్డుకుని ఏడుగురిని మట్టుబెట్టినట్టు తెలిపింది. అలాగే పాకిస్థాన్‌లోని ధంధర్ పోస్ట్‌ను ధ్వంసం చేసినట్టు పేర్కొంది. ఈ చొరబాటు యత్నానికి పాకిస్థాన్ రేంజర్స్ పోస్ట్ నుంచి కాల్పుల మద్దతు ఉన్నట్టు వెల్లడించింది.

## మోదీ ఉన్నతస్థాయి సమావేశం

### త్రివిధ దళాధిపతులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ

### మాజీ అధికారులతో చర్చలు.. సరిహద్దుల్లో భద్రతపై ఆరా

**న్యూఢిల్లీ, మే 9:** పాక్‌తో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం రక్షణశాఖకు సంబంధించి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోభాల్, సీడీఎస్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు.. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠితో ప్రధాని భేటీ అయ్యారు. దేశ భద్రత సన్నద్ధతపై ఆరా తీశారు. భవిష్యత్తు కార్యాచరణపైనా వారితో చర్చించినట్లు సమాచారం. అంతకుముందు త్రివిధ దళాల మాజీ అధ్యక్షులు, వాటిలో పనిచేసి రిటైరయిన పలువురు సీనియర్ అధికారులతో ప్రధాని మోదీ మాట్లాడారు. వారితో కీలక విషయాలపై చర్చించారు. మరోవైపు గుజరాత్ ముఖ్యమంత్రికి ప్రధాని ఫోన్ చేశారు. సరిహద్దుల్లో ఉద్రిక్తత నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా గుజరాత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా బాణసంచా, డ్రోన్లపై నిషేధం విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర హోంశాఖ మంత్రి ప్రకటించారు.



### ఆర్మీ పిలిస్తే వెళ్లి

## యుద్ధం చేస్తా

### గతంలో నేనూ సైన్యంలో పనిచేశా

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, మే 9:** భారత్, పాకిస్థాన్ మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరిగి, ఆర్మీ తనను పిలిస్తే.. వెళ్లి యుద్ధంలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. తాను గతంలో భారత సైన్యంలో పనిచేశానని గుర్తు చేశారు. తనకు 20ఏళ్ల వయస్సున్నప్పుడే యుద్ధ విమానానికి పైలట్‌గా పనిచేశానని ఉత్తమ్ ఈ సందర్భంగా చెప్పారు. 1982లో మిగ్–21 ఫైటర్‌కు, ఆ తర్వాత మిగ్–23కి పైలట్‌గా పని చేశానన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్ వశమైతే తప్ప కశ్మీర్ సమస్య పరిష్కారం కాదని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని, పార్టీకి సంబంధం లేదని అన్నారు. యుద్ధం జరిగితే పాకిస్థాన్ విచ్ఛిన్నమై పతనమవుతుందని అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి భారత సైన్యం ప్రతిదాడి సరైన చర్య అని ఉత్తమ్ పేర్కొన్నారు.

## ఎన్డీఎఫ్‌కు విరాళంగా నెల వేతనం

### ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### నేతలు, ప్రజలు విరాళాలివ్వాలని పిలుపు

**హైదరాబాద్, మే 9 :** నేషనల్ డిఫెన్స్ ఫండ్(ఎన్డీఎఫ)కు ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉగ్రవాదాన్ని తుడిచి పెట్టేందుకు, దేశ ప్రజల్ని కాపాడేందుకు భారత జవాన్లు చేస్తున్న పోరాటానికి చేయూతగా తన వంతు విరాళం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తన సహచరులు, కాంగ్రెస్ నాయకులు, పౌరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునకు పార్టీ నేతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు నెల వేతనాన్ని విరాళంగా సమర్పిస్తున్నట్లు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ 'ఎక్స్' వేదికగా



ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఈ అంశంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతున్నారు. ఈ అంశంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ కూడా వారి ఒకరోజు వేతనాన్ని నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ప్రకటించింది.

## త్వరలో 5 వేల మంది సర్వేయర్ల నియామకం



**హైదరాబాద్, మే 9:** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ముందుకుపోతున్న ప్రభుత్వం.. సర్వే విభాగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తున్నట్లు చెప్పారు. సచివాలయంలో శుక్రవారం సర్వే విభాగంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. సర్వేయర్ల నియామకం కోసం మే 5వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైందని, ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తుకు చివరి గడువు అని చెప్పారు. మీ సేవ కేంద్రాల నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని అక్కడే సమర్పించాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణ ఫీజు నిమిత్తం ఓసీలు రూ.10 వేలు, బీసీలు రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2500 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## ఉచితాలు ఆర్థిక వ్యవస్థకు భారం

### ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చింది

### వనరులు, నిధుల్లేకుండా పార్టీల హామీలు

### రిటైర్మెంట్ బెనిఫిట్లు అందలేదన్న ఓ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 9:** ప్రభుత్వాల ఉచిత పథకాలపై రాష్ట్ర హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి నిధులు, ఆదాయ వనరుల్లేకుండానే ఆర్థికంగా భరించలేని ఉచిత పథకాలను రాజకీయ పార్టీలు ప్రకటించడంతో దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని జస్టిస్ నగేశ్ భీమపాక సారథ్యంలోని ఏకసభ్య బెంచ్ పేర్కొంది. ఉచిత పథకాల అమలుతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ప్రజలు, సభ్య సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపింది. 40 ఏళ్ల సర్వీసు పూర్తి కావడంతో అసిస్టెంట్ ఇంజినీర్‌గా రిటైరైన ఏ.నరేందర్‌రెడ్డి తనకు రిటైర్‌మెంట్ బెనిఫిట్లు చెల్లించడం లేదని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. పిటిషనర్‌తోపాటు రిటైరైన ఉద్యోగుల తరపు న్యాయవాదులు వాదిస్తూ.. ఉచిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని ఆరోపించారు. పరిపాలన పేరుతో ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, రుణ మాఫీ, రాయితీలు తదితర పేర్లతో అమలు చేస్తున్న ఉచిత పథకాలకే భారీగా నిధులు ఖర్చు చేస్తున్నదని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై మోయలేని భారం పడుతోందన్నారు. కానీ, రిటైరైన ఉద్యోగుల బెనిఫిట్లు మాత్రం చెల్లించడం లేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. రాజ్యాంగంలోని 226వ అధికరణం ప్రకారం.. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని, అవి న్యాయ సమీక్ష కిందకు రావని వ్యాఖ్యానించింది. అయితే, ఉచిత పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ఆలోచిం చాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది. పిటిషనర్‌కు రావాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్లు పది వారాల్లో చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలిస్తూ పిటిషన్ విచారణను ముగించింది. కాగా, మెడికల్ ఏజ్ ఆధారంగా వికలాంగ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ ఇచ్చి తొలగించలేరని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. సిరికొండ మల్లేశ్ సహా పలువురు వ్యక్తులు తమను ఏకపక్షంగా ప్రభుత్వం తొలగించిందని ఆరోపిస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. మెడికల్ ఏజ్ ఆధారంగా ఉద్యోగుల తొలగింపు చెల్లదని ఆదేశించింది.

## పలు వివాహాది శుభ కార్యక్రమాలకు హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**తొవ్వ ప్రతినిధి, ఖానాపూర్, మే09:**



ఖానాపురం మండలం నాజి తండగ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బానోత్ కీరు నాయక్, బుజ్జి కుమారుడు అజయ్ నాయక్, మౌనిక వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లబోయిన వినోద, అశోక్ గార్ల ఏకైక కుమారుడు శివకుమార్, రవళి గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గూగులోత్ రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి కుమారస్వామి, మాజీ సర్పంచులు బాల కిషన్, భూష అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బంధారపు శ్రీను, మేకల కుమారస్వామి, పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీను, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్



**తొవ్వ, ప్రతినిధి, అమీనాబాద్, మీ 09:**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం అహ్మదాబాద్ గ్రామంలో 1,7000/రూపాయల విలువ చేసే మూడు చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. లబ్ధిదారుల పేర్లు పెళ్లి దేవేంద్ర38000/, అమడగాని కుమారస్వామి25000/, శీలం శంకర్ 44000/ అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వాటిని ముఖ్య మంత్రి సహాయనిది ఆఫీస్ వారు పెద్ద మనసుతో అనారోగ్యంగా ఉన్న కుటుంబాలను అదుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కడుదూరి సంపత్ రెడ్డి, మండల యుత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్, ఉప సర్పంచ్ ఊరుగొండ లింగ స్వామి, అమీనాబాద్ తండ గ్రామ పార్టీఅధ్యక్షుడు బానోతు రవి, బాపూజీ పురుషుల సంఘం అధ్యక్షులు మురహరి రవి, దామోదర్ రెడ్డి, చిరంజీవి, రాములు, కుమారస్వామి, అనిల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలురు, బాలికలు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రాంతీయ సమన్వయ అధికారి డి ఎస్ వెంకన్న

**తొవ్వ, నర్సంపేట, ప్రతినిధి, మే09:**

తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ వరంగల్ 2025, 2026 విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలురు, బాలికలు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. ఈ క్రింద తెలిపిన విధంగా జూనియర్ కళాశాల బాలికలు హనుమకొండ, ఎంపీసీ, బైపిసి, జూనియర్ కళాశాల బాలికలు పాలకుర్తి ఎంపీసీ, బైపిసి, జూనియర్ కళాశాల బాలికలు ఎంపీసీ, బైపిసి, జూనియర్ కళాశాల బాలికలు మూడు చెక్కలపల్లి ఎంపీసీ, బైపిసి, జూనియర్ కళాశాల బాలురు నర్సంపేట ఎంపీసీ ,బైపిసి, గ్రూపులో సీట్లకు గాను గిరిజన మరియు గిరిజనేతర బాల బాలికల నుండి స్పాట్ కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు కొరబడుతున్నయని ప్రాంతీయ సమన్వయ అధికారి డి ఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందుటకు బాల, బాలికలు, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలురు, యాకూబ్ పుర వరంగల్ యందు 15/05/2025 నాడు కౌన్సిలింగ్ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై నా బాల, బాలికలు అన్ని ఒరిజినల్ ధ్రువ పత్రములతో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకుని అడ్మిషన్ పొందుపరచుకోవాలని ఆయన తెలిపారు. మిగిలిన వివరాలకై ఈ క్రింది నెంబర్ 9490957296 సంప్రదించగలరు.

## ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్‌కు గుణపాఠం కావాలి

### ఎమ్మెల్యే, మహబూబాబాద్.డా. బి. మురళీ నాయక్







**తోవ్వ, ప్రతినిధి. మే 09**

ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్ కు గుణపాఠం కావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ అన్నాడు. శుక్రవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (%ఖఔజీ%143) ఆధ్వర్యంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్ సంగీభావ ర్యాలీ" లో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి మహబూబాబాద్ పట్టణాధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధి గా హాజరైన ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి చేసిన పాకిస్థాన్ కు తగిన శాస్తి జరిగిందన్నాడు. రాతియుగపు క్రూరమైన మానసిక స్థితిలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిపట్ల విచారం వ్యక్తంచేశారు. అనంతరం భారతప్రభుత్వం తీసుకున్న సైనికచర్యతో పాకిస్థాన్ కు బుద్ధి రావాలన్నారు. భారత త్రివిధ దళాలు పాకిస్థాన్ లో బాంబుల మోత మోగిస్తున్నాయన్నారు. ఈ యుద్ధ సమయంలో భారతీయులంతా సైనికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిక్షం పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య అమ్మటి వెంకన్న,కిరణ్,గంధసిరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాజు,సహాయ కార్యదర్శి బండ రాజ్ కుమార్,కమిటీ సభ్యులు శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టులు కట్ల రాజు శ్రీనివాస్ రాధాకృష్ణ దేవేంద్ర చారి సత్యం గౌస్ నరసింహారావు ఇండ్ల మహేష్ పంబాల శివ కట్కూరి ప్రసాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు చీకటి మహేష్ గౌడ్ సింగారపు సతీష్ దారా ఇందు భారతి సందీప్ సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ ధరావత్ వెంకన్న నాయక్ జిల్లా అధ్యక్షులు నందులాల్ మాలోతు సురేష్ బాదావత్ రాంబాబు సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గూగుల్ కిషన్ నాయక్ సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్ మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు పెళ్లి ఉపేందర్ సిపిఐ ఎంఎల్ నాయకులు సామ పాపయ్య. తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బడిబాటను




**తోవ్వ, ప్రతినిది. మే 09**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య. లభిస్తుందనిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాటలో విద్యార్థుల భవిష్యత్ దాగి ఉందని.ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.శుక్రవారంకంబాలపల్లి లో ఉన్న ఐకెపి సెంటర్ వద్ద కొనుగోలు కేంద్రంలో ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం బడిబాటను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి లక్ష్మి ఉపాధ్యాయులు రామసాయం శ్రీధర్ సార్ ఆవునూరి రవి సువర్ణ శ్రీజ కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి రైతులు పాల్గొన్నారు పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతున్నది ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణమైన అభివృద్ధిని సాధిస్తూ ఉన్నతమైన మార్కులతో మునుముందు ఉంటున్నారు కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను సంరక్షించవలసిందిగా కోరారు

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య - పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య

### తాళ్లపూసపల్లి గ్రామంలో బడిబాట



**తొవ్వ,కేసముద్రం, మే 9:**

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచే కార్యక్రమంలో భాగంగా మే నెలలో ప్రతి శుక్రవారం 9,16,23,30 జూన్ 6 తేదీన అన్ని పాఠశాలల్లో పిటిఎం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జారీచేసిన ఆదేశానుసారము శుక్రవారం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, ఉపాధ్యాయులు తాళ్లపూసపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న తల్లిదండ్రుల వద్దకే వెళ్లి అక్కడే సమావేశాన్ని నిర్వహించి,విద్యార్థులను తమ పాఠశాలకు పంపించాలని కోరారు. పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తల్లిదండ్రులకు వివరించి అడ్మిషన్ల పెంపు కోసం సహకరించాలని కోరారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనుకయ్యతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది ,గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ హమాలీల రేట్లు పెంచాలి

### ఏఐటీయూసీ డిమాండ్




**తొవ్వ,కేసముద్రం,మే 09:**

ట్రాన్స్ పోర్ట్ హమాలీల రేట్లను పెంచాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఏఐటీయూసీ అనుబంధ ట్రాన్స్ పోర్ట్ హమాలి యూనియన్ సమావేశం జరిగింది. ఈ మాట్లాడుతూ మంద భాస్కర్ మాట్లాడుతూ చాలీచాలని కూలిరేట్లతో ట్రాన్స్పోర్ట్ హమాలీలు తమ కుటుంబాలను పోషించు కోలేకపోతున్నారన్నారు. పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యాలు రేట్లను పెంచాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతుందన్నారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకే 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించిందన్నారు. చట్టాలను సవరించడం ద్వారా సమ్మె చేసే హక్కు గాని రేట్లు పెంచమని హక్కు గానీ కార్మికులకు లేకుండా పోతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితి లిస్తూ పేద మధ్యతరగతి ప్రజలపై అధిక ధరలు పెంచి భారం మోపుతుందన్నారు. కార్మిక చట్టాల రక్షణకై ఈనెల 20వ తారీఖున జాతీయ కార్మిక సంఘాలు సమ్మెను చేపట్టినందున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్మికుల సంక్షేమం కోసంహమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నల్గొండ వెంకన్న, మౌలానా, నల్గొండ ఉప్పలయ్య, చంద్రయ్య, మహమూద్ పాషా, వెంకన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పట్టణంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలి

### ఎమ్మెల్యే మురళీనాయక్‌కు టియుడబ్ల్యూజే(ఐజేయు) వినతి

తోవ్వ, మహబూబాబాద్. మే 08



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు అందజేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ను కోరారు. శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ.. సందర్భంగా సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న 58మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని, వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. ఇంకా సుమారుగా ఎనబైమంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ప్రస్తుతం మహబూబాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నారని, వారందరికీ ఇంటిస్థలాలు ఇప్పించాలని, ప్రజాప్రభుత్వంలో పాత్రికేయులందరికీ న్యాయం చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో జర్నలిస్ట్ లు కూడా వారి, వారి నివాస గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తులు చేసుకున్నారని, ఆయా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలకు సూచన చేసి అర్హులైన జర్నలిస్ట్ లందరికీ మొదటి జాబితాలోనే ఇండ్లు వచ్చే విధంగా సహకరించాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) విజ్ఞప్తి పై ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ సానుకూలంగా స్పందించారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళు కోసం దరఖాస్తు చేసుకుని, అర్హత కలిగి ఉంటే ఖచ్చితంగా ప్రదమప్రాదాన్యత జర్నలిస్ట్ లకు ఇస్తానని మాట ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల అంశాన్ని కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తానని, జాబితాపై చర్చించి, జిల్లా అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు

## కొత్తగా బియ్యం కార్డులు

### కొత్తపాలేం సచివాలయం 1. ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

### మార్పులు, చేర్పులకు కూడా అవకాశం - డిజిటల్ అసిస్టెంట్ కిల్లో రమేష్.



**అల్లూరి జిల్లా, చింతపల్లి. తొవ్వ న్యూస్ మే 09 :**

చింతపల్లి మండలం, కోతపాలెం పంచాయితీ, 1 సచివాలయంలో కొత్త రేషన్ కార్డుల సర్వీసులు ముమ్మరంగా జరుగుతున్నాయని, కొత్తపాలెం సచివాలయం 1 డిజిటల్ అసిస్టెంట్ కిల్లో రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బియ్యం (రేషన్) కార్డు కోసం ఎదురుచూస్తున్న వారికి తీపికబురు అన్నారు. కొత్త కార్డుల మంజూరుతో పాటు ఉన్న కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూటమి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. ఇప్పటివరకూ కార్డులేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే కార్డులో సభ్యుల చేరిక, కార్డు విభజన, కార్డు నుంచి కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపు, చిరునామా మార్పు, ఆధార్ నంబరుతో అనుసంధానంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిందన్నారు. కార్డులో మార్పులు, చేర్పులకు సంబంధించి బుధవారం నుంచే ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందనీ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఇదిలావుండగా రేషన్ కార్డుల్లో మార్పులకు కూడా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఉదాహరణకు ఒక ఇంట్లో యజమాని తన కుమారుడికి వివాహం చేసిన తరువాత కోడలి పేరును కార్డులో చేర్చాలి. అలాగే కుమార్తె పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లిపోతే కార్డు నుంచి పేరు తొలగించాలి. ఇంకా కొడుకు, కోడలు కొత్తకాపురం పెట్టుకుంటే వారికి వేరుగా కార్డు కావాలి. ఇటువంటి వారంతా మార్పు కోసం చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, జనసేన పార్టీ, నాయకుడు మఠం శ్రీనివాస్, టిడిపి పార్టీ చింతపల్లి మండల, యువత అధ్యక్షుడు వంజరి గణపతి నాయుడు, చిన్నారావు, గోపినాయక

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :మే 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లారీల కొరత లేకుండా చూడాలని ,వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డిఎం హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి రోజా రాణి, డి పి ఆర్ డి సునీల్ రెడ్డి ,సివిల్ సప్లై అధికారులు ,రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌తో యుద్ధ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించండి

### -సీఐ రవి కుమార్



**బయ్యారం,తోవ్వ,మే 9.**
బయ్యారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో గార్ల-బయ్యారం సీఐ రవి కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని మతాల పెద్దలతో ఏర్పాటు చెసిన సమావేశంలో మాట్లాడుతూ ఇండియా-పాకిస్థాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో బయ్యారం మండలంలోని వివిధ మత పెద్దలతో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ,సోషల్ మీడియాలో కాని బహిరంగంగా కాని విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు కాని పోస్టింగులు కాని చేయకూడదనీ సూచించారు.ఈ క్లిష్ట పరిస్థితులలో ఒక్కటిగా ఉండి మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని ఆది ప్రతీ ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. నిరంతర నిఘా కొనసాగుతున్న వేళ సమన్వయంతో ఉండాలని కోరారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటిస్తూ మెలగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ తిరుపతి,పిఎస్ఐ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు ముమ్మరంగా చేస్తున్న పోలీసులు



**బయ్యారం,తోవ్వ,మే 9.**
బయ్యారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకెన్ ఆదేశానుసారం సీఐ రవి కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో, గంధంపల్లి,సత్యనారాయణపురంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు.కొందరు ద్విచక్రవాహనాలు, కార్లకు ఎలాంటి నెంబర్ట్ లేకుండా లేదా ఇతర వాహనాల నెంబరు ప్లేట్లను తగిలించుకుని తిరుగుతున్నారనీ వాహన నిబంధనలు అతిక్రమిస్తూ కేసులు,జరిమానాల నుంచి తప్పించుకుంటున్న ఘటనలు పెరిగిపోవడంతో బయ్యారం పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. కొందరు మైనర్లు, యువకులు నెంబరు ప్లేట్లు లేకుండా ద్విచక్రవాహనాలతో తిరుగుతూ త్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ రైడింగ్, ఓవర్ స్పీడ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. మరో వైపు మద్యం సేవించి, అతివేగంతో రోడ్డు ప్రమాదాలు చేయటం వంటి తీవ్రమైన సంఘటనల్లో నిందితులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఆయా కేసుల్లో నేరస్థులను పట్టుకోవటం పోలీసులకు కష్టంగా మారింది. ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న నిందితులకు చెక్ పెట్టేందుకు బయ్యారం పోలీసులు రంగంలోకి దిగారు. క్షుణ్ణంగా వాహనాలను తనిఖీ చేయటం ప్రారంభించారు. పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా నెంబర్లు లేని వాహనాలకు, హెల్మెట్ లేని వారికీ,త్రిబుల్ రైడింగ్ చేస్తున్నా వాహనదారులకు ఫైన్ వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వాహన తనిఖీలలో ఎస్ఐ తిరుపతి,పిఎస్ఐ మౌనిక, కానిస్టేబుల్స్ మోహన్,వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పాషా,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**తొవ్వ, నెల్లికుదురు, మే 09**



మండలంలోని రత్తి రామ్ తండా గ్రామ శివారు హనుమంతు తండా లో విద్యుత్ షాక్ తో దూక్కిటేద్దు మృతి చెందిన సంఘటన శుక్రవారంచోటుచేసుకుంది. బాధిత రైతు గుగులోతు ధామ తెలిపిన వివరాల ప్రకారం వేసవి అయినందున పంట పొలాలు లేకపోవడంతో పశువుల మేతకు రోజు వెళ్లినట్లుగానే వెళ్లి ఎద్దు మేత మేసే క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ తీగల కు తగిలి అక్కడికక్కడే ఎద్దు మృతి చెందిందని తెలిపారు. సుమారు దాని విలువ 80000 ఉంటుందన్నారు. బాధిత రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ మదన్ లాల్ కోరారు.

## ఘనంగా అద్దంకి సైన్యం మండల అధ్యక్షులు బాణాల సంజీవ జన్మదిన వేడుకలు



**తొవ్వ, నెల్లికుదురు, మే 09**
జాతీయ మాల మహానాడు అనుబంధ సంఘమైన అద్దంకి యువసేన మండల అధ్యక్షులు మండల కేంద్రానికి చెందిన బాణాల సంజీవ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో జాతీయ మాల మహానాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాణాల సంజీవను పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పేరున ఏర్పడ్డ అనుబంధ సంఘం ఆయన పేరు ప్రఖ్యాతలు దెబ్బ తినకుండా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో అద్దంకి యువసేన యువ సైన్యం కు మంచి పదవులు సంఘంలో అందించడం జరుగుతుందన్నారు. సంజీవ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేద మల్ల వెంకన్న, జై భీమ్ సేవాదళ్ మండల అధ్యక్షులు బొడ్డు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బూరుగుల రజిని కుమార్, యువ సైన్యం సభ్యులు సంజన్ సందీప్,సాయి కుమార్, అనిల్ కుమార్,ఎల్ల స్వామి, పత్తి రవీందర్, అమీన్ తదితరులున్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధికి వెళ్లిన ఆంజనేయస్వామి మాలాధారులు

### హనుమాన్ నగర్ తండా అభయాంజనేయ స్వామి ఆలయంలో

### రత్తి రామ్ తండా భక్తుల ఇరుముడి కార్యక్రమం

**తొవ్వ, నెల్లికుదురు, మే 09**



మండలంలోని రత్తి రామ్ తండా గ్రామానికి చెందిన 15 మంది ఆంజనేయ స్వామి భక్తులు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష పూర్తి చేసుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి శుక్రవారంవెళ్తున్న క్రమంలో మండలంలోని తారా సింగ్ బావి వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజారి శివ స్వామి నేతృత్వంలో ఇరుముడి కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. కాగా భక్తుల కుటుంబ సభ్యులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఏటా కొండగట్టు అంజన్న స్వామి మాల ధారణ చేసుకుని నియమనిష్ఠలతో పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తూ దీక్ష కాలం పూర్తి చేస్తున్నామన్నారు. కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న మాల ధరించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ప్రతి మనిషి జీవితంలో ఆధ్యాత్మికత కూడా ఎంతో అవసరమని, అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కు మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు జరిగిన ఆయనకు మంత్రి పదవి వచ్చే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గుగులో త్ దేవేందర్ నాయక్, కాంగ్రెస్ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీను నాయక్, మాలాదారులు గూగులోత్ సురేష్, వీరన్న, సంతోష్ దేవేందర్ రవి నరేష్ తో పాటు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## అనుమానిత వాహనాలు వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### స్థానిక ఎస్సై సురేష్

**తొవ్వ, నర్సింహులపేట, మే. 09**



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు, మండల వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టిన నర్సింహులపేట పోలీస్ లు.ప్రజలకు ఎటువంటి అనుమానిత వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలని సూచన..భారత్, పాకిస్తాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సింహులపేట ఎస్సై సురేష్ విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ట్రైనింగ్ ఎస్ఐ ఖాదర్ పాషా తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల సంక్షేమం

## బిజెపి తోనే సాధ్యం

### బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్



**తోవ్వ, నెల్లికుదురు, మే 09**
అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం బిజెపితోనే సాధ్యమని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్ అన్నారు. శుక్రవారంకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన, జన గణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో పార్టీ శ్రేణులతో కలిసిపాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా స్థానిక నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజా సంక్షేమం కోసం... ప్రజా ప్రగతి కోసం పనిచేస్తుందని... దేశవ్యాప్తంగా కుల గణనతో పాటు జన గణన చేయాలని తీసుకున్న నిర్ణయం దేశ ప్రజల ప్రగతికి పనిచేస్తుందన్నారు భవిష్యత్తులో యువత బాగు కోరేందుకే కుల గణన జరుగుతోందన్నారు.. ఎస్సీ ఎస్టీ బీసీ,ఇలా అన్ని వర్గాల బాగుకోరే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు. వచ్చే 2027 లో రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తామన్నారు. స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నల్లని పాపారావు మండల ప్రధాన కార్యదర్శి దుస్స, యకన్న నాయకులు,సుందర్ ,రంజిత్ రమేష్ ,సురేష్ ,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు తగిన వసతులు కల్పించాలి

**తొవ్వ, చిన్నగూడూరు, మే. 09**
చిన్న గూడూరు మండలం. ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్‌లి కార్యదర్శి ఊడుగుల లింగన్న. అఖిల భారత రైతు కూలీ సంఘం %ఖ అ ఎ ఎ ం% . తొర్రూరు డివిజన్. కార్యదర్శి ఇరుగు నాగన్న..ఉగ్గంపల్లి. గ్రామపంచాయతీ. పరిధిలోజరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న . అఖిలా భారత రైతుకులి సంఘం. తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఇరుగు.నాగన్నలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఊడుగుల లింగన్న, ఇరుగు నాగన్న లు .మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు కూలీలకు కనీస వేతనం కింద 600 రూపాయలు పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్ నీడ వసతి ఏర్పాటు చేయాలని సూచించారు ప్రతి గ్రూపుకు ఒక మేట్ ని ఏర్పాటు చేయాలని జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయాలని కనీస ఉపాధి హామీ రోజులను వంద నుండి 200 రోజులకి పెంచాలని డిమాండ్ చేశారు వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 500 రూపాయలు చెల్లించాలని ప్రమాదవశాత్తు కూలీలకు ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారం వారం క్రమం తప్పకుండా మాస్టర్ స్లిప్ లు అందించాలని రెండు వారాలకు ఒకసారి డబ్బులు పడేవిధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం. జిల్లా నాయకులు ఎడ్ల మల్లయ్య. సోమిరెడ్డి మాజీ ఎంపిటిసి డీఎస్ వెంకన్న బీసు మంజుల మాజీ సర్పంచ్ ముత్యం అంబరీష గంగ సిరి వెంకన్న భర్త పురం. ఉప్పలయ్య, ముత్యం రజిత, దొర మల్ల మంజుల, ఎడ్ల పూలమ్మ, మాలోతు రాములు, భర్త పురం రమేష్, గండి విజయ, గుగులోతు కమిలి, సాలి మరియు ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no :9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.

**తొవ్వ**

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

శనివారం 10 మే 2025 పేజీలు 2

## పాలకుర్తిలో హనుమాన్ భక్తుల శోభాయాత్ర

**పాలకుర్తి మే 9 :** మండల కేంద్రంలో పాటిమీది హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు శుక్రవారం గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా మీదుగా వాటి మీద హనుమాన్ దేవాలయా నికి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్రలో భక్తుల భజనలతో నృత్యాలతో శోభయాత్ర నిర్వహించారు. అనంతరం పంచామృతా భిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజాలు నిర్వహించి అన్న ప్రసాధం చేశారు.

# జీపీవోల నియామకానికి కసరత్తు



పెద్దపల్లి : గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిషారం కోసం గ్రామానికి ఒక పాలనాధికారి (జీపీవో)ను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గతంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్‌వో) గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్‌ఏ)గా పనిచేసిన వారిలో ఆసక్తి ఉన్న వారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. వీఆర్‌వోల నుంచి 39 మంది, వీఆర్‌ఏల నుంచి 71 మంది, మొత్తం 110 మంది దరఖాస్తు చేసుకున్నారు. వచ్చే వారంలో వీరికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేసి నియామకపత్రాలను అందజేయనున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 2015లో రెవెన్యూ చట్టంలో మార్పులు, చేర్పులు చేసేందుకు భూ ప్రక్షాళన చేపట్టిన విషయం తెలిసిందే. పాత పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో హైసెక్యూరిటీ పాసు పుస్తకాలను ప్రభుత్వం జారీ చేసింది. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చాలా వకు తప్పిదాలు జరిగాయి. పట్టాదారుల పేర్లు, సర్వే నంబర్లు తప్పుగా రావడం, విస్తీర్ణం ఎక్కువ, తక్కువ చూపడం, తదితర తప్పులు దొర్లాయి. అవే తప్పులతో భూముల వివరాలన్నింటికీ కంప్యూటరైజ్ చేశారు. తప్పొప్పుల సవరణకు అవకాశం ఇవ్వకుండానే ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకు వచ్చింది. భూముల వివరాలను పోర్టల్‌లో పెట్టింది. ఆ వివరాలను ఎవరైనా చూసుకునే వీలు కల్పించింది. పహాణి పుస్తకాల్లో అనుభవదారు పేరు, కబ్జా కాలాన్ని తొలగించింది. తహసీల్దార్ కార్యాలయాల్లోనే వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే ముటేషన్ పూర్తి చేసి వారం, పది రోజుల్లో పట్టాదారు పాసు పుస్తకం ఇంటికి వచ్చేలా చేశారు. భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చారు.

- వచ్చే నెల నుంచి భూభారతి చట్టం అమల్లోకి..
- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామానికో అధికారి
- పూర్వ వీఆర్‌వో, వీఆర్‌ఏల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- 110 దరఖాస్తుల రాక, స్క్రీనింగ్ టెస్టు ద్వారా ఎంపిక

## బావిలో పడి ఇద్దరి మృతి

**హుజూర్‌నగర్ , మే 9 :**

వలస కుటుంబాల్లో విషాదం నెలకొంది. నీటి కోసం వెళ్లిన ఇద్దరు బావిలో పడి గల్లంతయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆరు కుటుంబాలు గొర్రెలు మేపేందుకు సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ప్రాంతానికి వచ్చారు. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటకు చెందిన కన్మనూర్ తిరుపతయ్య, మేధిపురం లక్ష్మణ్‌తో పాటు మరో ఆరుగురు గొర్రెలను మేపుకునేందుకు రెండు నెలల క్రితం హుజూర్‌నగర్ ప్రాంతానికి వచ్చారు. కాగా పట్టణంలోని జక్కుల లింగయ్య పొలంలో మేత కోసం గొర్రెలను నిలిపి అక్కడే పొలంలో చెట్ల కింద ఉంటున్నారు. వేసవి సెలవులు కావడంతో నాలుగు రోజుల క్రితం తిరుపతయ్య ఇద్దరు కుమారులు శేఖర్(14), చరణ్‌లు తండ్రి వద్దకు వచ్చారు. కాగా శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో తిరుపతయ్య పెద్దకుమారుడు శేఖర్, అదేవిధంగా మేధిపురం లక్ష్మణ్(21)లు పట్టణంలో తిరుపతమ్మ దేవాలయానికి సమీపంలోని జక్కుల లింగయ్య బావిలో నీళ్ల కోసం వెళ్లారు. లక్ష్మణ్ నీళ్లు పట్టుకోవడానికి ప్రయత్నిస్తుండగా కాలుజారి పడి మునగబోతుండగా శేఖర్ అతడిని కాపాడేందుకు ప్రయత్నించారు.

## ముద్దుగుమ్మల కోసం ముస్తాబు

**- యాదగిరిగుట్ట, పోచంపల్లిలో ప్రత్యేక ఏర్పాట్లు - ఈ నెల 15న రానున్న మిస్‌వరల్డ్ పోటీదారులు**




**యాదాద్రి:** రాష్ట్ర ప్రభుత్వం మిస్‌వరల్డ్ పోటీలను ప్రతిష్మాత్మకంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి సుందరీమణులు తరలిరానున్నారు. శనివారం నుంచి ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. అయితే ప్రభుత్వం తెలంగాణలోని సాంస్కృతిక వైభవాన్ని, వైవిద్యాన్ని, చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి చూపించాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా మిస్ వరల్డ్ పోటీదారులు ఈ నెల 15న జిల్లాలో పర్యటించేందుకు టూరిజం శాఖ సన్నాహాలు చేసింది. ఈమేరకు ప్రపంచ అందగత్తెలు రాష్ట్రంలోని ఏఏ ప్రాంతాలను సందర్శించాలన్న కార్యక్రమాల వివరాలను అధికారికంగా నిర్ణయించారు. మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న వారు సందర్శించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతతోపాటు ప్రొటోకాల్‌పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు కార్యక్రమ నిర్వహణపై నేరుగా సమీక్షలు నిర్వహి స్తూ, ఏర్పాట్లపై ఆరా తీస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శులు జయేషరంజన్, స్మితాసబర్వాల్, డైరెక్టర్ హనుమంతు కే.జెండగే, కలెక్టర్ ఎం.హనుమంతరావు, టూరిజం శాఖలోని పలువురు రాష్ట్రస్థాయి అధికారులు నిత్యం భూదాన్‌పోచంపల్లిని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అంతర్జాతీయస్థాయిలో ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రపంచ సుందరీమణులు సందర్శించనున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-త్వరలో అక్రెడిటేషన్లు,ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు**

**-బృందానికి మంత్రి పొంగులేటి హామీ.**







**హనుమకొండ మే 09**

జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు,

**శాయంపేట మే 9**

శ్రీ మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుండి ప్రారంభం కానుందని దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. కాకతీయుల కళావైభవానికి ప్రతీక ఈ దేవాలయం రాష్ట్రంలోనే రెండో పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి కలియుగంలో కోరిన కోర్కెలు తీర్చే దైవముగా ప్రసిద్ధిగాంచిన కాకతీయ రాజుల కళా వైభవానికి ప్రత్యేకగా నిలిచిన మత్స్యగిరి స్వామి ఆలయం ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి పంచమ రాత్రి ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అని తెలిపారు. శనివారం నుండి బుధవారం వరకు నిర్వహించుటకు చలువ పందిళ్లు వేసి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ చరిత్ర శాయంపేట గ్రామ పొలిమేరలోని మచ్చర్లయ్య గుట్టపై శ్రీ మత్స్యగిరి స్వామి ఆరు శతాబ్దాల క్రితం సుమారు 569 సంవత్సరాల క్రితం కొలువుదీరినట్లు పూర్వీకులు పేర్కొంటున్నారు. మహావిష్ణువు దుష్టశిక్షణకై దశావతారాలలో భాగంగా మొదట మత్స్యవతారంగా వెలసినట్లు చెబుతున్నారు మచ్చర్లయగుట్ట వద్ద గ్రామ్య భాషలో శాలివాహన శకంలో వేయించిన శిలాశాసనం ద్వారా ఆనాటి దేవాలయ చరిత్ర తెలియజేస్తుంది గుట్ట లోపల బండరాయిపై సహజ సిద్ధంగా మచ్చా అవతారంలో స్వామివారు దర్శనమిస్తారు. ఈ గుట్ట లోపటికి వెళ్లేందుకు ఒకే ఒక చిన్న మార్గం ఉంటుంది ఇక్కడ 14 దేవాలయాలు 24 మంది అర్చకులు ఉండేవారని ఈ శిలా శాసనం ద్వారా తెలుస్తుంది అప్పుడు నిర్మించిన దేవుని చెరువు



నేటికీ అదే దేవుని చెరువు పేరుతో పిలవబడుతుంది. కాకతీయ సామంత రాజు కొత్త గట్టు సీమ పాలకుడు రేచర్ల దర్శనాయుడు తన తల్లిదండ్రులు సింగమాంబ సింగమ నాయుడు దేవాలయం నిర్మించినట్లు తెలుస్తుంది. కాలక్రమంలో మచ్చర్లయ గుట్ట వద్ద నుంచి గ్రామం దూరంగా వెళ్లిపోయింది గ్రామం మధ్యలో రాతితో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయ గోపురం పైన మహావిష్ణువు దశావతారాలు భక్తులకు దర్శనమిస్తాయి. కల్యాణోత్సవ కార్యక్రమం శనివారం ఉదయం తోలక్కం ప్రారంభం పుట్ట బంగారు సేవ మధ్యాహ్నం ధ్వజారోహణం గరుడ ముద్దా (సంతానం లేని దంపతులు గరుడ ముద్ద ప్రసాదం స్వీకరించగలరు సాయంత్రం ఎదురుకోళ్లు తేదీ 11 బుధవారం ఉదయం 11 గంటలకు కళ్యాణోత్సవం మధ్యాహ్నం 1 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం సోమవారం ఉదయం పూర్ణాహుతి సాయంత్రం 6 గంటలకు గజవాహన సేవ గుట్టమీదికి పోవడం తేదీ 13 మంగళవారం సాయంత్రం రథోత్సవం అలుకతీరుట బుధవారం ఉదయం చక్ర వరీ సాయంత్రం నాకబలి నాగవల్లి పండిత సన్మానం తో ఉత్సవాలు ముగిస్తాయని దేవాలయ చైర్మన్ తెలిపారు.

# ఘనంగా రఘుపతి రెడ్డి జన్మదిన వేడుకలు,



**శాయంపేట మే 9 :**

మండలంలో ని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మంచి పదవులు పొందాలని కోరారు.

# శుభకార్యానికి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్,



**శాయంపేట మే 9 :**

మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాసరావు కుమారుడు గుండెకారి అఖిల్ అఖిల కు శ్రీమంతం జరిపించగా ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి హాజరై నూతన వస్త్రాలు, పండ్లు ఫలాలు సమర్పించి దంపతులను ఆశీర్వదించారు. తన వెంట మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు మారపెల్లి మోహన్, కొప్పుల గ్రామశాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి నందం, యూత్ నాయకులు కొమరాజు ప్రశాంత్, నాగులగాని లక్ష్మణ్ రావు, వజీరు శంకర్ రావు తదితరులు ఉన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, మే-09 :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాల్ పూర్ కి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ జక్కుల రాజాబాబు సతీమణి జక్కుల శ్వేత ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తొవ్వ

సామాన్యుని ఆవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి 01 సంచిక 289 శనివారం తేదీ, 10-05-2025




# మానవ హననం ఆపాలి...శాంతి చర్చలు జరపాలి

**ఆదివాసీలపై జరుగుతున్న దమనఖండ వెంటనే నిలిపివేయాలి**

**ఆపరేషన్ కాగర్ తో కేంద్రం చేస్తున్న హింస అప్రజాస్వామికం**

**మహబూబాబాద్ జిల్లాలో వామపక్ష పార్టీల నిరసన**



తొవ్వ ,ప్రతినిధి ,మే 09:

మానవ హననం ఆపాలని మావోయిస్టు పార్టీలతో శాంతి చర్చలు జరుపాలని , దేశంలో జరుగుతున్న ఆదివాసీలపై దమనఖండ వెంటనే నిలిపివేయాలని వామపక్ష పార్టీలు ముక్త కంఠం తో నిరసన వ్యక్తం చేశాయి. శుక్రవారం ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేఖంగా సిపిఐ సీపీఎం సిపిఐ ఎంఎల్ ,మాస్ లైన్ , ఎం సిపిఐ పార్టీలతో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగాఅఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ దేశంలో ఆదివాసీల హననం జరుగుతుందని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మావోయిస్టులను 2025 లోపు లేకుండా చేస్తామని చెపుతూ వారిపేరుతో అమాయక ఆదివాసీలను చంపుతున్నారన్నారు . జల, జంగల్, జమీన్ కోసం ఆదివాసులు పోరాడుతున్నారు. ఈ ఉద్యమాలు తమకు అడ్డంకిగా ఉన్నాయని వాటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయి. ఆ క్రమంలోనే ఆదివాసులకు అండగా మావోయిస్టుల నాయకత్వంలో జరుగుతున్న పోరాటాన్ని అణచివేయడం పేరుతో తీవ్ర దమనకాండ కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధాన్ని ఓ విధానంగా అమలు చేస్తున్నాయి. అన్ని రకాల ప్రజా ఉద్యమాలపై అణచివేతను కొనసాగిస్తున్నాయి. ఆ క్రమంలోనే ప్రజాస్వామ్య యుతం గా, రాజ్యాంగబద్ధంగా నడుస్తున్న పోరాటాలపట్ల కూడా కేంద్ర ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తిస్తున్నదన్నారు , ఉత్తర ఛత్తీస్ గఢ్ లోని హస్ దేవ్ అడవులను ఆదానీ కంపెనీకి అప్పజెప్పారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ నియమించిన ప్యానల్ వ్యతిరేకించినా కూడా దాన్ని అదానీకి అప్పజెప్పారు. అక్కడ రెండున్నర, మూడు లక్షల చెట్లను నరికివేస్తున్నారు. అట్లాగే ఒడిశాలోని పలు ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీలు చట్టబ ద్ధంగా, రాజ్యాంగబద్ధంగా చేస్తున్న పోరాటాలను రక్తపుటేరుల్లో ముంచుతున్నారు. కార్పొరేట్ సంస్థలకు అడవిని అప్పనంగా అప్పగించడం కోసం ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నాయన్నారు . ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా దేశంలో ప్రజలంతా సంఘటితంగా పోరాడుదామని పిలుపునిచారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి సీపీఎం నాయకులూ ఆకుల రాజు సమేత రాజమౌళి రాజన్న , మాస్ లైన్ నాయకులు చిన్న చంద్రన్న , ఎం ఎల్ పార్టీ నాయకులు ఐలయ్య లింగన్న పాపయ్య , గిరిజన సామజిక వేదిక వ్యవస్థాపకులు కిషన్ నాయక్ పలు ప్రజా సంఘాల నాయకులు ఎం సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



# కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి...

## మే 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

**అంగన్వాడీ యూనియన్ (జxఖ) జిల్లా ప్రధాన కార్యదర్శి ధార స్నేహాబిందు**

తొవ్వ ,మహబూబాబాద్ మే 09:
కేంద్రలోని బిజేపి ప్రభుత్వం దేశంలోని కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు తెచ్చిన 4 లేబర్ కోడ్



రద్దు చేసేలా మోడీ సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుక మే 20న కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయని, ఈ సమ్మె లో జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు,అయాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ యూనియన్ (CITU) జిల్లా ప్రధాన కార్యదర్శి ధార స్నేహాబిందు పిలుపునిచ్చారు. నెల్లికుదురు మండల కేంద్రంలో సమ్మె జయప్రదం కోరుతూ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాలకు పోటీగా 3-6 సం?ల పిల్లలతో పిఎం శ్రీ పథకం కేంద్రాలను ప్రారంభించి,నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు. ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది. ఇవి అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉంది. పేద ప్రజలతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు నష్టం కల్గించే ఈ నిర్ణయాలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోని. ఐసిడిఎస్ ను యదావిధిగా కొనసాగించాలన్నారు. 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందపర్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటాల సందర్భంగా ఇచ్చిన హామీలను, అంగన్వాడీలకు సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మికవర్గాన్ని తుడిచి పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలనిన్నారు లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికులు యాజమాన్యాలకు బానిసలుగా మారే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ ప్రయోజనాలను కాదని

కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు వత్తాసు పలుకుతోంది. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరగనున్న సార్వత్రిక సమ్మెను చరిత్రలో నిలిచి పోయేలా కార్మికులు ఐక్యంగా సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరలక్ష్మి, పద్మ, నీలవేణి, సరోజ, మంజుల, అనీఫా తదితరులు పాల్గొన్నారు


# గూడూరు మండల జర్నలిస్ట్ లందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి...

## ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించిన గూడూరు మండల జర్నలిస్ట్ లు...

### సానుకూలంగా స్పందించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి



తొవ్వ ,ప్రతినిధి మే 09: గూడూరు మండల జర్నలిస్ట్ లందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని .ఏజెన్సీ మండలంగా ఉన్న గూడూరులో జర్నలిస్ట్ లందరికీ ఒకేచోట ఇంటిస్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కొంత కష్టమని చెబుతున్న నేపథ్యంలో..., మండలంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ వారి..వారి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ టియుడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండలశాఖ అధ్యక్షులు యాకాంబ్రం ఆద్వర్యంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి తోపాటు గూడూరు మండలానికి చెందిన యూనియన్ బాధ్యులు పాపయ్య, కరుణాకర్ రెడ్డి, యాకూబ్ అలీ, యాదగిరి, నవనీత్, నర్సింహా తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ.. సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గూడూరు మండలంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు ఇంటిస్థలాల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారని, తమ కోరిక నెరవేరుతుందని ప్రస్తుత ప్రభుత్వంపై, ఎమ్మెల్యే మురళీనాయక్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఇందిరమ్మఇండ్ల కోసం వారి..వారి గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లను ప్రత్యేకంగా గుర్తించి మొదటివిడతలోనే ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఉన్నారని, మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ రాజీవ్ యువవికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లకు ఆ..పథకాన్ని మంజూరు చేసి ఉపాధి అవకాశాలను కల్పించాలనో అభ్యర్థించారు. జర్నలిస్ట్ ల వినతి పై ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అత్యంతసానుకూలంగా స్పందించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇండ్లు ఇవ్వడం ద్వారా వారికి శాశ్వత ప్రయోజనాన్ని చేకూర్చాలని తాను బలంగా భావిస్తున్నానని అన్నారు. తన విజయంలో అనేక మంది జర్నలిస్టుల బాగస్వామ్యం కూడా ఉందని,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) పక్షాన ధన్యవాదాలు తెలిపారు..



తొవ్వ ,మంచాల ,మే 09:
మంచాల తుర్క యంజల్ రొక్కం సత్తి రెడ్డి గార్డెన్ లో జరిగినమంచాల. వ్యవసాయ సహకార.బ్యాంక్.డైరెక్టర్ కందాల.పద్మ శ్రీశైలం.కుమారుడు. వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు.ఆశీర్వదించిన.మంచాల.వ్యవసాయ సహకార.బ్యాంక్.చైర్మన్.వెదిరె.హన్మంత్‌రెడ్డి. మంచాలమండలంకాంగ్రెస్.పార్టీ.అధ్యక్షుడు.వింజమూర.రాంరెడ్డి.వ్యవసాయ ు.సహకార.బ్యాంక్ డైరెక్టర్.జెనిగే.వెంకటేష్ యాదవ్.కిసాన్ సెల్ మండలం అధ్యక్షుడు.కావాలి బుగ్గ రాములు ముదిరాజ్.మాజీ ఎంపీటీసీలు.కావాలి.శ్రీనివాస్ ముదిరాజ్.ఎద్మ.నరేందర్.రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మాజీ మండలం.అధ్యక్షుడుమచ్చర్ల.వెంకటేష్.యాదవ్.ఆరుట్ల గ్రామశాఖ.అధ్యక్షుడు.రావుల.భాష.ఎస్సీ సెల్అధ్యక్షుడుబుగ్గ.రాములు.సీనియర్.నాయకులు.పంబాల.బుగ్గ.రాములు. మాధగోని.జంగయ్య.గౌడ్.మారలక్ష్మణ్.మెగావత్.లక్ష్మణ్.నాయక్..

## పెండ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ , మే 09:
సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులూ కోలా రాకేష్ సుమలత పెండ్లికి వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తి రెడ్డి , నారాయణపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్రీ నర్సింహా , బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ , సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి , వీరమల్ల జంగయ్య గౌడ్ , వర్ధం నాగార్జున తదితరలు పాల్గొన్నారు .

## వావిళ్ళపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ , మే 09:



సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గురించి సర్వేనిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ నాయకులూ మాట్లాడుతూ పేదవారి గూడు కోసం 'రేవంత్ రెడ్డి సర్కార్' ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని అన్నారు గ్రామ పాలన అధికారి బి.వెంకటేశం ఆధ్వర్యంలో ఈ పరిశీలన కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో తదితర అధికారులు పాల్గొని స్థలాల పరిశీలన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు శ్రీరాముల రవి గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు

## దశ మారనున్న తోరూర్ మున్సిపాలిటీ ....

### తొర్రూరు మున్సిపాలిటీ కి రూ. 9.46 కోట్ల

### పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే యశస్విని



తోఱురు మున్సిపల్ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9.46 కోట్ల నిధుల మంజూరు.చేశారుతొర్రురు మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా, ఇచ్చిన మాటకు కట్టుబడి, నిధులు మంజూరు సాధించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని తోఱురు పట్టణ ప్రజలు ప్రశంసించారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండు నెలల వ్యవధిలో తొర్రూరు పట్టణానికి రూ. 10 కోట్లకు సమానం గల నిధులను సాధించి చూపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ..2025 మార్చి 20న ఎమ్మెల్యే గారు తొర్రూరు పట్టణంలోని పలు వార్డుల్లో గల్లీగల్లీ పర్యటించారని .. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్లు, డ్రైనేజీలపై సమీక్ష నిర్వహించారు . పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించి . వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ హామీకి అనుగుణంగా, ఎమ్మెల్యే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క .., తొర్రూరు అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. వారి నిరంతర ప్రయత్నాలతో రూ. 9 కోట్లు 46 లక్షల నిధులు మంజూరయ్యాయి..